### ఉపకార వేతనాల మంజూరులో

# సమస్యలను తక్షణమే పరిష్కరించండి

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డీడీ జ్యోతి

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రత్యేకం

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు తెలియచేయునది ఏమనగా, 2024-25 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరు లో తలెత్తుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించ వలసిందిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఆధార్ నంబరు బ్యాంకు ఖాతాకు లింక్ లేకపోవడం



కాలేజీలో ఫస్ట్ లెవెల్ వెరిఫికేషన్ పూర్తికాని దరఖాస్తులు ఇంకా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ డిజిటల్ కి ద్వారా ఫార్వర్డ్ చేయని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, అన్ని పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా ఈపాస్ పోర్టల్‌లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసి యున్నారు. ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 3 వ తారీకు వరకు పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులు తమ ప్రస్తుత బ్యాంకు ఖాతాలో ఆధార్ సీడింగ్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే, వారికి పోస్టాఫీస్‌లో కొత్తగా అకౌంట్ ఓపెన్ చేయమని సూచించవలసినదిగా తెలియజేయ బడుతుంది. పోస్టాఫీస్ అకౌంట్ ఆధార్‌తో లింక్ అయిన తర్వాత, ఆ వివరాలు ఈపాస్ పోర్టల్‌లో ఆటోమేటిక్‌గా అప్‌డేట్ అవుతాయి, కాబట్టి విద్యార్థులు వెబ్‌సైట్‌లో స్వయంగా అప్‌డేట్ చేయవలసిన అవసరం లేదు. కావున జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ లు పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా జిల్లా కార్యాలయానికి డిజిటల్ కీ ద్వారా సమర్పించవలెను. ఈ విషయంలో ఏవైనా నిర్లక్ష్యం, అనాసక్తి లేదా ఆలస్యం జరిగితే, సంబంధిత ప్రిన్సిపాల్ విద్యార్థుల స్కాలర్‌షిప్ మంజూరులో ఆలస్యం లేదా తిరస్కరణకు వ్యక్తిగతంగా బాధ్యత వహించవలసి ఉంటుందని డీడీ జ్యోతి తెలిపారు.

### సేవల్లో శిఖరం..

# కేశ కిరణ్మయి



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రత్యేకం

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామానికి చెందిన కేశ సుభాష్ చంద్రబోస్ కూతురు కేశ కిరణ్మయి సమాజ సేవలో తన ప్రస్థానాన్ని ఘనంగా చాటుకుంటున్నారు. ఇప్పటికే అనేక సందర్భాల్లో తమ సేవా భావాన్ని చాటుకున్న కిరణ్మయి దంపతులు తాజాగా మరో సారి నేరడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఉచితంగా వివిధ రకాల వస్తువులు అందజేసి తనలోని దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించి కెరటం న్యూస్ అదిస్తున్న కథనం... తాజాగా చింతకాని మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరడకు పాఠశాల గ్రంథాలయం కొరకు మూడు ఇనుప బీరువాలు టేబుల్స్ మరియు 75 మంది విద్యార్థులకు నాలుగు కలర్ టీషర్ట్స్ పాయింట్స్ మరియు 11 మంది విద్యార్థులకు ఫుట్బాల్ షూస్ మరియు పాఠశాలకు కనీస అవసరములైన మౌలిక వసతుల నిమిత్తం జడ్పిహెచ్ఎస్ నేరడ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు గారి కోరిక మీదట ఒక లక్ష రూపాయలు డొనేషన్ అడగగా ఇచ్చినారు. కేశ కిరణ్మయి భర్త చేపూరి లక్ష్మీనరసింహారావు గుడిమళ్ల గ్రామం ఖమ్మం రూరల్ భార్యాభర్తలిద్దరూ అమెరికాలో నివసించుచున్నారు. కేశ కిరణ్మయి యూ ఎస్ ఏ లో ఫౌండర్ కం ప్రెసిడెంట్ గా వర్జినియా రాష్ట్రం చాంటిలియ లో టెక్నోజెన్ సాఫ్ట్వేర్ కంపెనీ స్థాపించినారు. వీరు ప్రతి సంవత్సరం కేశ కిరణ్మయి గారి జన్మదిన వేడుకల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు,విద్యార్థులకు ఉపయోగపడే మౌలిక వసతులు ఏర్పాటు చేయుచున్నారు. వీరు స్థాపించిన టెక్నో జన్ సాఫ్ట్వేర్ కంపెనీలో అమెరికాలోనూ హైదరాబాదులోనూ సాఫ్ట్వేర్లుగా కొంతమంది ఎంప్లాయిస్ పనిచేయుచున్నారు. గొప్ప మనసుతో కేశా కిరణ్మయి గారు అనాధాశ్రమాలకు, సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు, వృద్ధుల ఆశ్రమాలకు, గోశాలలకు మరియు దేవాలయాలకు మానవతా దృక్పథంతో తన జన్మదిన వేడుకల సందర్భంగా సహాయ సహకారములు అందిస్తున్నారు. కేశ కిరణ్మయి కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరడ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.